ప్రభుత్వ బీమా – కలిగించాలి ఉద్యోగులకు ధీమా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత భీమా పథకము

✦ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నియమ నిబంధనలన్నీ ఈ జీవిత భీమా పథకమునకు రూపొందించబడినవి.

✦ **ఉద్దేశ్యము :** సర్వీసులో ఉండి మరణించిన ఉద్యోగి కుటుంబ రక్షణ కొరకు మరియు ఉద్యోగి రిటైరు అయ్యేనాటికి ఒక మంచి ఆర్థిక వనరుగా ఈ పథకము ఒక సహాయకారి.

✦ **లక్షణము :**

1) ప్రతి ఉద్యోగి జీతము నుండి నేరుగా ప్రీమియం తగ్గింపు.
2) పురుషులకు, స్త్రీలకు ఒకే విధమైన ప్రీమియం టేబుల్ వర్తింపు.
3) కోర్టు జప్తుల నుండి ఈ భీమాపాలసీలకు మినహాయింపు.
4) ప్రభుత్వ ఋణములు కాని, బాకీలు కాని పాలసీ మొత్తముల నుండి తగ్గించే అవకాశము లేదు.
5) వైద్య పరీక్ష అవసరము లేదు.

✦ **అర్హత :** 1-1-1998 నుండి పంచాయితీరాజ్ మరియు తదితర స్థానికసంస్థలలో ప్రొవిన్షియలైజ్ కాబడిన ప్రతి ఉద్యోగి ఈ పథకంలో చేరే అర్హత ఉంది.

✦ **అమలు :** రెగ్యులర్ స్కేలుపొందిన తేదీ నుండి ఒక సం॥ తర్వాత మొదటి ప్రీమియం చెల్లించి పథకములో చేరవచ్చును. మొదటి ప్రీమియం జీతము నుండి చెల్లించిన నాటి నుండి (థోర్సు) అమలులోకి వస్తుంది. సర్వీస్‌లో మరణించినవారికి రిస్క్ కవరేజి ఉన్నది.

✦ **వయస్సు :** బాండు కొరకు ప్రతిపాదన పంపునాటికి ఉద్యోగి 21 సంవత్సరముల నుండి 53 సం॥ల మధ్య ఉండాలి.

R.P.S.2010 స్కేళ్ళలోని మూలవేతనమును బట్టి స్లాబులు మరియు నెలసరి ప్రీమియం **G.O.Ms. No. 231 Fin (Adm-II) dt. 28-6-2010**

Pay upto	Rs. 8440/-	250/-
Pay from	Rs. 8441/- to Rs. 10900/-	350/-
Pay from	Rs. 10901/- to Rs. 14860/-	450/-
Pay from	Rs. 14861/- to Rs. 18030/-	600/-
Pay from	Rs. 18031/- to Rs. 25600/-	750/-
Pay from	Rs. 25601/- and above	1000/-

✦ **స్లాబురేట్ల మార్పులు :** ఉద్యోగి పేస్కేలు గరిష్టస్థాయి దాటినపుడు నిర్ణీత స్లాబులు మారుతుంది. ఆ పరిస్థితిలో పెరిగిన పేస్కేలు స్థాయికి అనుగుణంగా నిర్ణయించిన తగిన స్లాబురేట్లలో ప్రీమియం ఆటోమాటిక్‌గా పెంచి వసూలు చేస్తారు. అయితే గతనెల స్లాబురేటులో ఎంత వసూలుచేసింది, ప్రస్తుత నెలలో పెరిగిన స్లాబురేటులో ఎంత వసూలుచేసినారో వసూలులో తెలిపే షెడ్యూలును పేబిల్లుతో పాటు జతచేయాలి.

✦ **ప్రద్దు :** ఎ.పి. ప్రభుత్వ పబ్లిక్ అక్కౌంటు క్రింద మేజరు హెడ్‌సకు జమచేస్తారు.

✦ **పెద్ద ప్రద్దు :** 8011-భీమా మరియు పింఛను నిధులు, 105-రాష్ట్ర ప్రభుత్వ భీమా నిధులు, 01-ఎ.పి.ప్రభుత్వ జీవిత భీమా నిధి.

✦ **ప్రీమియం వసూలు రద్దు :** ప్రమాదవశాత్తు వికలాంగులైనచో ప్రతినెలా వసూలు చేసే ప్రీమియం రద్దు చేస్తారు. అయితే రద్దుచేసిన ప్రీమియం రూ. 30/-లకు పరిమితం రూ. 30/-లకు ప్రీమియం మించితే ఆపై మొత్తము చెల్లించవలసిఉంటుంది.

✦ **నామినీకి అర్హత :** ఉద్యోగి పాలసీ మొత్తాన్ని పొందుటకు చట్ట ప్రకారము ఎవరినైనా నామినేట్ చేసుకొనే వీలున్నది. పాలసీదారుడు జీవించిఉన్నకాలంలో నామినేషన్ రద్దు చేయుటకు లేదా మార్చుకొనుటకు అవకాశమున్నది.

✦ **పెన్షన్ :** పాలసీ పరిపక్వత (మెచ్యూరిటీ) చెందకముందే ఉద్యోగి రిటైర్ అయితే ఉద్యోగి అనుమతితో పెన్షన్ నుండి ప్రీమియం చెల్లించవచ్చు.

✦ **సెలవు మరియు సస్పెండ్ :** ఉద్యోగి ఎక్కువ కాలం సెలవు లేదా సస్పెండ్‌లో ఉన్నప్పుడు సంవత్సరానికి 4 శాతం కాంపౌండ్ వడ్డీతో బకాయి పడిన మొత్తాన్ని చెల్లించవచ్చు. ఒకవేళ బకాయిలు చెల్లించలేనప్పుడు పాలసీ అన్యూరు చేసిన మొత్తం + వడ్డీ మినహాయించుకొని మిగిలిన మొత్తం పాలసీదారునికి చెల్లిస్తారు.

ఉద్యోగం కోల్పోయినపుడు లేదా ఉద్యోగి ఇతర దేశాలకు లేదా ఇతర శాఖలయందు సర్వీసులలో చేరినపుడు కూడా పాలసీ మెచ్యూరిటీ అయ్యేవరకు చెక్కు లేదా డి.డి. రూపంలో ప్రతినెలా లేదా 3 నెలలు లేదా 6 నెలలకు ఒకసారి ఒక నెల గ్రేస్ టైమ్‌తో చెల్లించవచ్చు. ప్రీమియం బకాయిపడి 6 నెలల తర్వాత చెల్లించలసినపుడు వైద్యుని ధృవపత్రము ఆధారముగా బకాయిలు కట్టించుకొంటారు.

✦ **ఆత్మహత్య :** ఒక సంవత్సరం లోపు ఆత్మహత్య చేసుకొన్న ఉద్యోగి పాలసీ చెల్లదు. అయితే లోను పొందినట్లయితే తిరిగి చెల్లించనవసరము లేదు.

✦ **ఋణము :** పాలసీదారుని కనీసము లోను రూ. 500/-లు సరెండరు విలువలో ప్రస్తుతం ఖాతాలో ఉన్న మొత్తము విలువలో 90 శాతం మొత్తాన్ని ఋణముగా పొందవచ్చు. ఋణములో 50 శాతము ఋణము తీర్చిన తర్వాత డైరక్టరు ఇన్సూరెన్స్ వారు 2వ సారి ఋణము ఉద్దేశం (కారణం) కొంత కష్టాన్ని తీర్చే విధంగా భావించినట్లయితే తిరిగి ఋణము మంజూరు చేయవచ్చును.

✦ **వసూలు :** కంతులు 12 నెలల నుండి 48 నెలల వరకు ఇన్ను కొనుగోలుకు. ఇండి రిపేర్లకు అయితే 60 కంతులు (5 సం॥లు).

✦ **వడ్డీ:** ఋణము పూర్తిగా మంజూరు అయిన తర్వాత అతి తక్కువ వడ్డీతో వసూలు చేస్తారు.

✦ **వార్షిక ఖాతా స్లిప్పు:** ప్రారంభ నిల్వ లోన్ల రికవరీస్ మొదలగు వాటి వివరాలతో పాటు సం॥ము మార్చి నెల ఆఖరు నాటికి ఘుమగింపు నిల్వను తెలిపే వార్షిక ఖాతా స్లిప్ ఆన్‌లైన్‌లో www.apgli.gov.in లో ఉంచబడును.

✦ **పాలసీ సొమ్ము వాపసు:**

1) పాలసీ మెచ్యూరిటీకి (3) మూడునెలల ముందుగానే వాపసుకై దరఖాస్తు చేసుకొనవచ్చును. అయితే మెచ్యూరిటీ అయిన తర్వాతనే చెల్లిస్తారు.
2) సర్వీసులో ఉండి మరణించినచో నామినీ పాలసీ సొమ్మును తీసుకొనవచ్చును.
3) పాలసీ మెచ్యూరిటీ కాకముందే ఉద్యోగి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన తేదీ నుండి 3 మాసముల లోపల భీమా కార్యాలయమునకు పాలసీ సరెండరు విలువ తెలుసుకొనుటకు దరఖాస్తు చేయవచ్చును.

✦ **పాలసీ బాండు ప్రోగొట్టుకున్నపుడు :** గజిటెడ్ అధికారి ధృవీకరణతో డిక్లరేషన్‌తోపాటు ఏపు ప్రదేశాలలో (ఎం.పి.స్కూళ్ళు, జడ్.పి.స్కూళ్ళు, ఆఫీసులు వగైరా) పనిచేసినది తెలుపవలెను. రూ. 5/-ను ఒక బెలలో అదసముగా చెల్లించవలెను. ఆషెడ్యూల్‌ను దరఖాస్తుకు జతపరచి దూప్లికేటు బాండ్‌ను పొందవచ్చును.

✦ **పాలసీ దారుడు మరణించినపుడు:** పాలసీదారుని వారసులు లేదా నామినీ ఉద్యోగి మరణ సర్టిఫికెట్, పాలసీ నెంబరు తెలియజేసి క్లెయిమ్ ఫారములు తీసుకొని వాటికి జతచేయవలసిన సర్టిఫికెట్లు :

1. స్థాంపు రసీదు, 2. మరణ సర్టిఫికెట్, 3. పాలసీబాండు, 4. లీగల్‌హైర్, 5. విత్‌డ్రాయల్ సర్టిఫికెట్, 6. మైనర్ తరుపున అయితే సంరక్షకుల గార్డియన్ సర్టిఫికెట్

✦ **సరెండరు క్లెయిమ్ :** 1. క్లెయిమ్ ఫారమ్ నెంబరు-1, 2. పాలసీబాండ్లు, 3.స్థాంపురసీదు, 4. పదవీ విరమణకు జారీచేసిన ప్రొసీడింగ్స్, 5. సర్వీసులో ఏపీ ప్రదేశములో ఎంతకాలము పనిచేసిన వివరాలు (పాలసీ తీసుకున్న తేదీ నుండి).

✦ **బోనసు :** ప్రతి 3 సంవత్సరములకు వీలువ కడతారు. భీమా వాల్యుయేషన్‌లో నున్న మిగులును బట్టి బోనసును నిర్ణయిస్తారు. 1-4-1996 నుండి 31-3-1999 కాలానికి ప్రతి రూ. 1,000/-లకు ఒక సంపత్సరమునకు రూ. 110/-లు చొప్పున బోససు అదసముగా ప్రతి రూ. 1,000/-కి ప్రతి సంవత్సరానికి రూ. 5/-లు చొప్పున బోనసు చెల్లిస్తారు. భీమా ప్రారంభతేదీ నుండి పాలసీ విరమణ తేదీ వరకు చెల్లిస్తారు.

✦ **కార్యాలయాలు :** హైదరాబాద్, వరంగల్, కర్నూలు మరియు విజయవాగలలో 4 ప్రాంతీయ కార్యాలయాలు, ప్రస్తుతం ప్రతి జిల్లా కెంద్రంలో ఒక ప్రధాన కార్యాలయం స్థాపించబడినవి.

✦ **ఏకమొత్తం:** వెంటనే స్లాబులు మార్చకుండా ఒకేసారి ఎక్కువ ప్రీమియం చెల్లించడానికి అవకాశము ఉంది. "ఏ'లో 20 శాతం వరకు ప్రీమియం మొదటసారి నుండి మినహాయించుకొనే అవకాశము ఉంది.

✦ ప్రీమియం మినహాయించిన ప్రతివారు మొదటి నెలలోనే దరఖాస్తు ఫారం పంపాలి. దరఖాస్తు ఫారం పంపకపోతే వారి ప్రీమియం పాలసీ రాదు. రిస్కుకు అర్థులు కారు.

✦ **దరఖాస్తు :** ఫారం నెం. 1 లోనే ప్రతిపాదనలు పంపాలి. అందులో ప్రతి గడి పూర్తి చెయ్యాలి. అందులో 'ఔను' లేక 'కాదు' అని మాత్రమే వ్రాయాలి, అంతే కాని – (డాష్) కాని, X కాని పెట్టరాదు. 8, 9 కాలములు జఱ్ఱులకు సంబంధించి ఉన్నాయి. వాటిలో అవును అని వ్రాస్తే జఱ్ఱులకు కారణాలు వివరాలు వ్రాయాలి. అందుచే ఆరెండు గడులు, భర్తీచేసేటప్పుడు ఆరోగ్యంగా ఉన్నవిధంగానే గడులు భర్తీ చెయ్యాలి. ఇది కేవలం సాంకేతిక విషయమేనని గుర్తించాలి. మహిళలు జాగ్రత్తగా పూర్తిచేయాలి. గర్భము దాల్చిన సందర్భములో ప్రసవము తర్వాత బాండు ఇవ్వబడును.

✦ ప్రభుత్వ ఉత్తర్వు మేరకే ప్రీమియం చెల్లించేవారు ఇంక్రిమెంట్ మారిన తరువాత స్లాబు మారితే అదనంగా ఆనెలలో ఫారం 1 ఎ జతపరచాలి.

✦ **నామినేషన్ :** ఇతర పథకాలలో భార్య, పిల్లలకు తప్పక నామినేషన్ ఇవ్వాలి. ఇందులో వారిలో అందరికి కారుండా కొందరికి కొంతశాతం ఇచ్చి, తల్లిదండ్రులు, అక్క, చెల్లెండ్రు, అన్నదమ్ములకు కొంతశాతం ఇవ్వవచ్చును.

✦ ఈ పాలసీపై అప్పులు కూడా ఇస్తారు. అప్పు కనీసమొత్తం రూ. 1,000/-లుగా వుంటుంది. వారు కట్టిన డబ్బుపై + బోనసుకు 90% మించరాదు.

✦ **మధ్యలో ఉద్యోగం మానుకుంటే? :** ఏకారణం చేతనైనా ఉద్యోగం మానుకున్నా, వాలంటరీ రిటైర్‌మెంట్, మెడికల్ ఇన్‌వాలిడ్ చేసినా, తాను కట్టిన డబ్బు, సర్వీసును బట్టి సరండరు మొత్తము చెల్లిస్తారు.

✦ **ఉద్యోగి కనిపించకుండా పోతే? :** ఒక సంవత్సర కాలం పాటు ఉద్యోగి కనిపించకపోతే అతని కుటుంబానికి పాలసీ మొత్తము మరియు బోనసు చెల్లిస్తారు. అయితే వారు (1) పోలీసు రిపోర్టు చేసి వారి నుండి ఉద్యోగి ఆచూకీ దొరకలేదని రిపోర్టు తెప్పించి సమర్పించాలి. (2) ఇండెమ్నిటీ బాండ్ జతపరచాలి.

✦ **ముఖ్యమైన ఫారాలు :**
1. ఫారం నెం. 1 – ఇన్సూరెన్స్ దరఖాస్తు
2. ఫారం నెం. 3 – నామినేషన్ దరఖాస్తు
3. ఫారం నెం. 12 – మెచ్యూరిటీ మొత్తము కొరకు దరఖాస్తు
4. ఫారం నెం. 13 – చనిపోయిన వారి వారసులు పెట్టే దరఖాస్తు
5. ఫారం నెం. 29 – అప్పు దరఖాస్తు
6. ఫారం నెం. 1(ఎ) – రెండవ ఇన్సూరెన్స్ దరఖాస్తు (శ్లాబు మారితే)
7. ఫారం నెం. 47 – ప్రీమియం మరియు అప్పు దరఖాస్తు

PRC